## క్లుప్తంగా

### క్రికెట్ కిట్ అందజేత



క్రికెట్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు:** యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో బుధవారం ఎమ్మెల్యే స్థానిక యువకులకు క్రికెట్ కిట్ అందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణిస్తే క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సులభంగా సాధించవచ్చన్నారు. ప్రతిరోజు క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాధమ్మ, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, కౌన్సిలర్, నాయకులు పాల్గొన్నారు.

### నియామకం



నియామకపత్రం అందుకుంటున్న అనిల్

**తలకొండపల్లి:** కల్వకుర్తి తాలూకా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శిగా అనిల్‌ని నియమించినట్లు ఆ సంఘం తాలూకా అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం అనిల్‌కు నియామకపత్రం అందజేశారు. తనపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టిన సంఘం పెద్దలు, నాయకులకు ఈ సందర్భంగా అనిల్ ధన్యవాదాలు తెలిపారు.

### ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం



**తలకొండపల్లి:** తలకొండపల్లి నూతన ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనును బుధవారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. స్థానిక పీఎస్‌లో ఎస్‌ఐని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. నాయకులు.. శ్రీధర్, మల్లేశ్, యాదయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌ఎస్‌యూఐలో చేరిక



ఫరీద్ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌యూఐలో చేరిన నాయకులు

**ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు బుధవారం ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు ఫరీద్ ఆధ్వర్యంలో ఆ సంఘంలో చేరారు. విద్యారంగ సమస్యలపై పోరాడుతామన్నారు. ఎన్‌ఎస్‌యూఐ నాయకులు రాహుల్, కుమార్, రఘురాం, లక్ష్మణ్, తరుణ్, విద్యార్థులు ఉన్నారు.

### పదోన్నతులు చేపట్టాలి

**పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేష్**

**ఇబ్రహీంపట్నం రూరల్:** ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన తర్వాతే బదిలీలు చేపట్టాలని పీఆర్టీయూ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు వర్కాల పరమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ ఆయన మాట్లాడుతూ.. అర్హత కలిగిన సెంకడరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, భాషా పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. పదోన్నతులు నిర్వహించకుండా కేవలం బదిలీలు మాత్రమే నిర్వహించాలనుకోవడం సరికాదని తెలిపారు.

### పసుపు బోర్డుపై బీజేపీ నేతల హర్షం

**తలకొండపల్లి:** తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించడంపై బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. చంద్రధనలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. ములుగులో సమ్మక్క–సారక్క గిరిజన వర్సిటీ ఏర్పాటుకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలపడం, నిజామాబాద్‌కు పసుపు బోర్డు ప్రకటించిన దేశ ప్రధాని నరేంద్రమోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలంటే బీజేపీకీ ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు.. యాదయ్య, ప్రసాద్, రాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్: చీరలు పంపిణీ చేస్తున్న వైస్ చైర్‌పర్సన్ కళమ్మ

## బతుకమ్మ చీరల పంపిణీ షురూ

దసరా పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా అందించే బతుకమ్మ చీరల పంపిణీని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ క్రమంలో కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలు, గ్రామాల్లో బుధవారం స్థానిక నాయకులు, అధికారులు చీరల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కులమతాలకతీతంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. – సాక్షి, నెట్‌వర్క్



ఆమనగల్లు: చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



తలకొండపల్లి: చీరలు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి



ఆమనగల్లు: చీరలు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ అనంతరెడ్డి

## అభివృద్ధిలో భాగస్వాములు కండి

**ఎంపీపీ కృపేశ్**

**ఇబ్రహీంపట్నం రూరల్:** బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కృపేశ్ పేర్కొన్నారు. రూ.15లక్షల నిధులతో ఎల్మినేడులో నిర్మించనున్న డ్వాక్రా భవనం, సీసీరోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ అశోకవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మండలంలో గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి బీఆర్‌ఎస్ సర్కార్ వచ్చాకే అయ్యిందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో మండలంలోని గ్రామాలు, మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున్న అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ కృపేశ్

## బీసీ హాస్టల్‌ను పునరుద్ధరించండి

**బీజేపీ సీనియర్ నేత ఆచారి**

**ఆమనగల్లు:** ఆమనగల్లులో ఎత్తివేసిన బీసీ హాస్టల్‌ను వెంటనే పునరుద్ధరించాలని బీజేపీ సీనియర్ నేత ఆచారి ప్రభుత్వాన్ని కోరారు. బీసీ హాస్టల్ భవనాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఆమనగల్లు పట్టణంలో విద్యార్థులు లేరన్న సాకుతో రెండేళ్ల క్రితం బీసీ హాస్టల్‌ను ఎత్తివేసి హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌కు తరలించారన్నారు. అప్పటినుంచి ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుందన్నారు. హాస్టల్ లేకపోవడంతో స్థానిక బీసీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలావస్థకు చేరిన భవనం స్థానంలో నూతన భవనం నిర్మించి బీసీ హాస్టల్‌ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా మాటలతో కాలం గడుపుతున్నారని ఆచారి విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ జెడ్పీటీసీ హరిప్రసాద్, పట్టణ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, నాయకులు పాషా, శ్రీధర్, కిరణ్, శ్రీను తదితరులు ఉన్నారు.



బీసీ హాస్టల్ భవనాన్ని పరిశీలిస్తున్న ఆచారి

## మున్సిపాలిటీల్లో సమ్మె సైరన్

**ఇబ్రహీంపట్నం రూరల్:** మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గరాములు, నాయకుడు నర్సింహులు ప్రభుత్వాన్ని కోరారు . ఈనెల 8వ తేదీ నుంచి కార్మికులంతా సమ్మెకు దిగనున్నట్లు బుధవారం ఆదిబట్ల మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. కార్మిక చట్టాలను అమలుచేయాలని, కనీస వేతనాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిల్ కలెక్టర్లు రవీందర్, సురేష్, సదానందు, రాజశేఖర్, దర్శన్, వంశీ, యాదయ్య, రాజేందర్, సురేష్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి**

**ఇబ్రహీంపట్నం:** ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నంలో ఆశ, మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరాలను బుధవారం ఆయన సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్‌ఎం కంటే ఎక్కువ పనిచేస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు, ప్రమాదబీమా రూ.5లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. కాంగ్రెస్ నాయకులు గౌస్‌పాషా, కమలాకర్ రెడ్డి, శ్రీకాంత్, యాదగిరి, గోపాల్, రవికుమార్, రాజు, శ్రీధర్‌రెడ్డి, నాని పాల్గొన్నారు.

**పెంచిన జీతాలు ఇవ్వాలి**

**ఆమనగల్లు:** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారంతో 7వ రోజుకు చేరుకుంది. జీఓ నం.8 ప్రకారం కార్మికులకు పెంచిన జీతాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శంకరమ్మ, ఈశ్వరమ్మ, సుగుణమ్మ, ఆశమ్మ, రాములమ్మ, అలివేలు, గిరిజ, పెంటమ్మ, అనంత, సఫియాబేగం, బేబి, శాంతమ్మ, యాదమ్మ, ఎల్లమ్మ, లలిత, ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

**ఆశ కార్యకర్తల భిక్షాటన..**

**ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణంలో ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. బుధవారం పట్టణంలో ఆశ కార్యకర్తలు భిక్షాటన నిర్వహించారు. తమ డిమాండ్లు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు బీబీ సల్మ, నిర్మల, వసంత, ఈశ్వరమ్మ, లక్ష్మమ్మ, అనిత, మంజుల, చంద్రకళ, వరమ్మ, అనిత, శమంత తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: కార్మికులకు ఆర్థికసాయం అందజేస్తున్న మర్రి నిరంజన్‌రెడ్డి



ఆమనగల్లు: భిక్షాటన చేస్తున్న ఆశ కార్యకర్తలు

## శరవేగంగా అభివృద్ధి పనులు



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రాంపాల్‌నాయక్, ఆచారి

**మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్**

**ఆమనగల్లు:** మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు సాయినగర్ కాలనీలో రూ.14 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బీజేపీ సీనియర్ నాయకులు ఆచారి, కౌన్సిలర్ దివ్యతో కలిసి రాంపాల్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంపాల్‌నాయక్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా అన్ని కాలనీల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మేడిశెట్టి శ్రీధర్, పాషా, యాదమ్మ, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, కాలనీవాసులు యాదయ్య, దేవ్‌సింగ్, సత్యంసింగ్, శ్రీను, వెంకటయ్య, లక్ష్మణ్‌సింగ్, శ్రీశైలం, నారాయణ, వెంకటయ్య, శ్రీను, బాలయ్య, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే పర్యటన

**అబ్దుల్లాపూర్‌మెట్:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఎమ్మెల్యే మంచిరెడ్డి పర్యటించనున్నారని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో ఎమ్మె ల్యే పాల్గొంటారని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

### నేడు చీరల పంపిణీ

**యాచారం:** దసరా పండుగను పురస్కరించుకుని మండలంలో గురువారం నుంచి బతుకమ్మ చీరల పంపిణీ ఉంటుందని ఎంపీడీఓ విజయలక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గునుగల్‌లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా స్థానిక యువతకు కేసీఆర్ స్పోర్ట్స్‌కిట్ కూడా పంపిణీ చేస్తారని ఎంపీడీఓ తెలిపారు.

### 'దళితబంధు మంజూరు చేయండి'

**కందుకూరు:** దళితులందరికీ దళిత బంధు పథకం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ, రాస్తారోకో చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాంచందర్, మండల కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడారు. గ్రామానికి పది నుంచి ఇరవై మందికే దళిత బంధు ఇస్తున్నారని, అదికూడా అధికార పార్టీకి చెందిన వారికే ఇవ్వడం ఎంటని వారు ప్రశ్నించారు. రాజకీయ ప్రమేయం లేకుండా అధికారులే గ్రామ సభలు ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబాలను గురించి వారికే మొదట దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

### తండాల అభివృద్ధికి కృషి: జెడ్పీటీసీ

**కడ్తాల్:** తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. కొండ్రిగానిబోడ్‌తండా జీపీలో డ్రైనేజీ నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి విడుదల చేసిన రూ.5 లక్షల ప్రొసిడింగ్‌ను బుధవారం సర్పంచ్ సేవ్యా భావోజీకి జెడ్పీటీసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, ఉపసర్పంచ్ శ్రీను, రాజు, కృష్ణనాయక్, గణేశ్, నాజం, శ్రీను, మోతీలాల్, అంజి, కుమార్ ఉన్నారు.

### సైబర్ క్రైమ్‌పై అవగాహన

**యాచారం:** హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం నక్కర్తమేడిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. సీఐ రామాంజనేయులు, ఎస్‌ఐ ప్రసాద్.. విద్యార్థులకు సైబర్‌క్రైమ్, డయల్ 100, పోలీస్ విధులు–బాధ్యతలు, ఫిర్యాదులు చేయడం, కేసుల నమోదుపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ ఎంతో విలువైందని.. కేసుల నమోదు జరిగితే భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు రావని సూచించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

### రూ.1,62,000 పలికిన లడ్డూ

**హయత్‌నగర్:** పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పసుమాములలో యువ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను చిన్నపాక పద్మావతి శ్రీనివాస్ రూ.1,62,000కు దక్కించుకున్నారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన లడ్డూ వేలంపాటలో ఆయన పాల్గొని పైరకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు శంకరయ్యగౌడ్, గోపాల్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, గౌనిభాస్కర్, లింగంగౌడ్, యాదయ్య, ప్రకాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



లడ్డూను దక్కించుకున్న శ్రీనివాస్

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



**ఇబ్రహీంపట్నం:** సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం కేసీఆర్ నిధులను మంజూరు చేశారని తెలిపారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో రూ.2,931 కోట్ల నిధులను ప్రభుత్వం నుంచి రాబట్టి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తాజాగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రోడ్లు, మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులకు రూ.93.85 కోట్లు ప్రభుత్వం మంజూరుచేసిందని వెల్లడించారు. పంచాయతీరాజ్, హెచ్‌ఎండీఏల నుంచి ఖానాపూర్ నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.3.50 కోట్లు, బాట సింగారం పాత హైవే రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, మినీ స్టేడియం నిర్మాణానికి రూ.2.50 కోట్లు, మంతన్‌గౌరెల్లి నుంచి శ్రీమంతుగూడ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్లు, కుత్బుల్లాపూర్ నుంచి గౌరెల్లి రోడ్డుకు రూ.1.30 కోట్లు, మాల్ నుంచి కిషన్‌పల్లి, కొత్తపల్లి రోడ్డుకు రూ.4 కోట్లు, తులేకలాన్, ధర్మన్నగూడ రోడ్డుకు రూ.80 లక్షలు, నందివనపర్తి–చౌదర్‌పల్లి రోడ్డుకు రూ.76 లక్షలు, ఎలిమినేడు–సాహెబ్‌గూడ రోడ్డుకు రూ.50 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. అలాగే తాళ్లపల్లిగూడ, చిత్తాపూర్, మంచాల రోడ్డుకు రూ.2.50 కోట్లు, ఎలిమినేడు–మదాపూర్ రోడ్డుకు, మంచాల–లింగంపల్లి రోడ్లకు ఒక్కొక్క రోడ్డుకు రూ.కోటి చొప్పున, కొమ్మానిబాయి, అయ్యవారిగూడ రోడ్లకు రూ.40 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. పట్టణ మౌలిక వసతుల కార్పొరేషన్ నుంచి తుర్కయంజాల్ మున్సిపాలిటీకి రూ.15 కోట్లు, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీకి రూ.10 కోట్లు, ఆదిబట్ల, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలకు రూ.5 కోట్ల చొప్పున నిధులు విడుదలైనట్లు చెప్పారు. అదేవిధంగా టీఎస్‌ఐబీసీ ద్వారా ఎల్మినేడు, కప్పాడ్, తుర్కగూడ రోడ్లకు, డ్రైనేజీలకు రూ.2 కోట్లు, ఎస్‌డీఎఫ్ నుంచి ఇబ్రహీంపట్నం మండలానికి రూ.1.20 కోట్లు, అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి రూ.2.05 కోట్లు, మంచాల మండలానికి రూ.2.66 కోట్లు, యాచారం మండలానికి రూ.1.71 కోట్లు, పెద్ద అంబర్‌పేటకు మున్సిపాలిటీకి రూ.71లక్షలు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి రూ.66 లక్షలు, తుర్కయంజాల్ మున్సిపాలిటీకి రూ.78 లక్షలు, స్థానిక గ్రంథాలయానికి రూ.75 లక్షలు, డిగ్రీ కళాశాల భవన నిర్మాణాకి రూ.71 లక్షలు, మంచాల లైబ్రరీకి రూ.26 లక్షలు నిధులు విడుదలయ్యాయని వెంటనే పనులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి..**

**ఇబ్రహీంపట్నం:** మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం సమర్పించారు. వారం రోజులుగా సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడంలేదని యూనియన్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కృష్ణ, ఎల్లేష్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మురుగు కాలువ పరిశీలన



కాలువలో స్ప్రే చేయిస్తున్న అధికారులు

**తుర్కయంజాల్:** 'విజృంభిస్తున్న విష జ్వరాలు' అంటూ 'సాక్షి' దినపత్రికలో ప్రచురించిన కథనానికి మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ స్పందించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఆదిత్యానగర్‌లో ఆయన స్థానిక కౌన్సిలర్ పుల్లగుర్రం కీర్తన విజయానందరెడ్డితో కలిసి పరిశీలించారు. మురుగునీటి కాలువల్లో ఆయిల్‌బాల్స్ వదలడంతో పాటు, నివారణ చర్యలు తీసుకున్నారు.